RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 08 పేజీలు - 05 వెల - 04/- మంగళవారం 1 అక్టోబర్ 2024

## మంగళగిరి నియోజకవర్గం నుంచి

# స్కిల్ సెన్సస్ కు శ్రీకారం

**ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్కిల్ సెన్సస్ కార్యక్రమం**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చుతున్న వైనం**

**మంగళగిరి తో పాటు తుళ్లూరు మండలంలో పైలట్ ప్రాజెక్టు**

**1,61,421 కుటుంబాల నుంచి వివరాల సేకరణ**

అమరావతి,సెప్టెంబర్ 30ఆంధ్ర ప్రగతి :
దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్కిల్ సెన్సస్ ప్రాజెక్టుకు మంత్రి నారా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నుంచి శ్రీకారం చుట్టారు. పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు తుళ్లూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు.
స్కిల్ సెన్సస్ కోసం 100 గ్రామ సచివాలయాల పరిధిలో సెన్సస్ సేకరణకు సంబంధించిన లాగిన్ ఇచ్చారు. 675 మంది ఎన్యుమరేటర్లు మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914 గృహాలు, తుళ్లూరు మండలంలో 25,507 గృహాలు కలిపి మొత్తం 1,61,421 కుటుంబాల నుంచి స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు. ఇందుకు అవసరమైన మొబైల్ యాప్ సిద్ధం చేశారు. ఎన్యుమరేటర్ల శిక్షణ కూడా పూర్తయింది. ఫీల్డ్ టీమ్స్ కు సహాయం చేసేందుకు టెక్నికల్ టీమ్ లను కూడా ఏర్పాటుచేశారు.
ఇప్పటికే ఎన్యుమరేటర్లు, కుటుంబాలకు సంబంధించిన మ్యాపింగ్ పూర్తయింది. గ్రామ సచివాలయాలు, స్కిల్ డెవల్ మెంట్ శాఖ, సీడాప్, న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సస్ కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్ మెంట్ హెడ్ క్వార్టర్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారు. పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రక్రియను ప్రారంభిస్తారు. యువతలో నైపుణ్యాలను గుర్తించి, అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం స్కిల్ సెన్సస్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

## దేవుళ్లను రాజకీయాలకి

# దూరంగా ఉంచండి

- ఏపీ సర్కారును ప్రశ్నించిన సుప్రీం కోర్టు
- కేసు విచారణలో ఉండగా ప్రెస్‌మీట్ ఎందుకు
- సీఎం చంద్రబాబు తీరును ప్రశ్నించిన ధర్మాసనం
- మతపరమైన మనోభావాలను గౌరవించాలన్న న్యాయమూర్తి
- తదుపరి విచారణను 3వ తేదీకి వాయిదా



ఢిల్లీ ,సెప్టెంబర్ 30ఆంధ్ర ప్రగతి :
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. తిరుమల స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఆరోపణలు నేపథ్యంలో ఈ అంశంలో నిజం నిగ్గు తేల్చాలంటూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిపింది. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది.

## కేసులు దర్యాప్తు

# వేగవంతం చేయాలి

**వివిధ కేసుల పురోగతిపై చంద్రబాబు సమీక్ష..**

**మద్యం,గనుల స్కామ్ పై అరా**

**ఫైబర్ నెట్,భూకబ్జాల దర్యాప్తు వివరాలు సేకరణ**

**కేసులు దర్యాప్తు వేగవంతం చేయాలని అదేశం**

అమరావతి,సెప్టెంబర్ 30ఆంధ్ర ప్రగతి :
మద్యం, గనులు, ఫైబర్ నెట్, భూ కబ్జాలు, మదనపల్లె ఫైల్స్ వంటి వాటిల్లో దర్యాప్తు పురోగతిపై చర్చించారు సీఎం చంద్రబాబు.. ఇప్పటికే ఏపీఎండీసీ మాజీ ఎండీ వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేశామని సీఐడీ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.. మరోవైపు.. మద్యం, ఫైబర్ నెట్ భూ కబ్జాల కేసుల్లో దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ఆరా తీశారు సీఎం. ఏపీ బెవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి అవినీతి వ్యవహారంపై విచారణపై సమీక్షలో ప్రస్తావించారు.. మదనపల్లెలో తగులబడిన ఫైళ్లు ఘటన దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ప్రశ్నించారు.. దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు.. మరోవైపు..



దర్యాప్తు సంస్థల అధినేతలతో సమావేశం నిర్వహించి వివిధ కేసుల దర్యాప్తు వివరాలను తెలుసుకున్నారు..
ఈ సమావేశానికి డీజీపీ సీఎస్ సహా వివిధ దర్యాప్తు సంస్థల అధినేతలతో సమీక్ష నిర్వహించారు సీఎం.. ఈ సమీక్షలో హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, విజిలెన్స్ చీఫ్ హరీష్ కుమార్ గుప్త పాల్గొన్నారు..

## మిథున్ చక్రవర్తికి

# దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

**కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రకటన**

**అక్టోబర్ 8న జరగనున్న 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో పురస్కారం ప్రదానం**



సెప్టెంబర్ 30ఆంధ్ర ప్రగతి :
భారతీయ సినిమాకు సంబంధించి అత్యున్నత పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఈసారి ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తిని వరించింది. ఈ ఏడాది ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఆయన ఎంపికైనట్టు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. అక్టోబర్ 8న జరగనున్న 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో ఆయనను ఈ అవార్డుతో సత్కరించడం జరుగుతుందని పేర్కొంది.
ఈ మేరకు మంత్రి అశ్విని వైష్ణవ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఈ వార్తను పంచుకున్నారు. "మిథున్ అద్భుతమైన సినిమా ప్రయాణం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా దాదాసాహెబ్ ఫాల్కే ఎంపిక జ్యూరీ ఈ దిగ్గజ నటుడిని ఎంపిక చేసిందని ప్రకటించడం గౌరవంగా ఉంది" అని ట్వీట్ చేశారు. ఇక ఈ ఏడాది మిథున్‌ను ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ అవార్డు కూడా వరించిన విషయం తెలిసిందే. ఈ సీనియర్ నటుడు 1976లో మృణాల్ సేన్ దర్శకత్వం వహించిన 'మృగయా'తో తెరంగేట్రం చేశారు. ఈ చిత్రానికి గాను ఆయన ఉత్తమ నటుడిగా తన మొదటి జాతీయ చలనచిత్ర అవార్డును సైతం గెలుచుకున్నారు. 1980వ దశకంలో తిరుగులేని స్టార్‌డమ్ సొంతం చేసుకున్నారు. 1979లో వచ్చిన స్పై థ్రిల్లర్ 'సురక్షా' చిత్రం ద్వారా ఆయన స్టార్‌డమ్ బాగా పెరిగింది. ఆ తర్వాత 'డిస్కో డాన్సర్', 'డ్యాన్స్ డ్యాన్స్', 'ప్యార్ ఝుక్తా నహీ', 'కసమ్ పైదా కర్నే వాలేకి', 'కమాండో' వంటి సూపర్ హిట్స్ కొట్టారు మిథున్ చక్రవర్తి.

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం

# మూడో రోజు కొనసాగిన సిట్ విచారణ

తిరుమలసెప్టెంబర్ 30ఆంధ్ర ప్రగతి :
తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ మూడో రోజు కూడా విచారణ కొనసాగించింది. సిట్ అధికారులు ఇవాళ టీటీడీ పిండిమర, ల్యాబ్ ను పరిశీలించారు. తిరుమలలోని గోడౌన్లు, రీసెర్చ్ సెంటర్లను పరిశీలించారు. గోడౌన్లకు వచ్చిన నెయ్యి ట్యాంకర్ల నుంచి శాంపిల్స్ సేకరించారు. ల్యాబ్ లో నాణ్యతా పరీక్ష యంత్రాల వివరాలు అక్కడి సిబ్బందిని అడిగి



తెలుసుకున్నారు. గోడౌన్లలో ముడిసరుకుల నాణ్యతను పరిశీలించారు. విచారణ తొలి రోజున కీలక సమావేశం నిర్వహించిన సిట్... రెండో రోజు టీటీడీ ఈవో, ఇతర అధికారులతో భేటీ అయింది. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆధ్వర్యంలోని ఈ సిట్ మూడు బృందాలుగా విడిపోయి విచారణ కొనసాగిస్తోంది.

## నేడు తిరుమలకు


# పవన్ కల్యాణ్..

**పర్యటనలో స్వల్ప మార్పులు**

**అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు**

**అక్టోబర్ రెండున ప్రాయశ్చిత దీక్ష విరమణ**

**అదే రోజు తిరుపతిలో వారాహి సభ**



అమరావతి,సెప్టెంబర్ 30ఆంధ్ర ప్రగతి :
ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుమల టూర్ షెడ్యూల్ లో మార్పులు చోటు చేసుకున్నాయి. అక్టోబర్ 2వ తేదీకి బదులు ఒకటో తేదీన తిరుమలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లనున్నారు. ఒకటో తేదీన అలిపిరి నుంచి కాలిబాటలో కొండపైకి వెళతారు. ఇక అక్టోబర్ 2వ తేదీ తిరుమల అన్న ప్రసాద వితరణను పరిశీలిన, ప్రాయశ్చిత దీక్ష విరమణ ఉంటుంది. 3న శ్రీవారి దర్శనం, తిరుపతిలో వారాహి సభ ఉంటుంది. ఇక దీనిపై ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, వారాహి సభను విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు అక్టోబర్ 1 వ తేది ఓం నమో నారాయణాయ అనే మంత్రాన్ని ఆలయాలు, యోగ కేంద్రాల్లో నిర్వహించాలని అక్టోబర్ 2వ తేది నగర సంకీర్తన ఉంటుందని తెలిపారు.



## పట్టభద్ర ఓటర్ల నమోదుకు

# ఇసి నోటిఫికేషన్

అమరావతి,సెప్టెంబర్ 30ఆంధ్ర ప్రగతి : ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజవర్గ పరిధిలో ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. అక్టోబరు 1 నుంచి నవంబరు 6 వరకు ఈ జిల్లాల పరిధిలో పట్టభద్రులైన ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఫాం-18 ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఈసీ సూచించింది. నవంబర్ 23న ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రకటించనున్నారు. డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలను స్వీకరించి.. అదే నెల 30న తుది జాబితాను వెల్లడించనున్నారు. ఇప్పటికే ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదుకే ఈసీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పిడిఎస్యు 50 వసంతాల సభలను విజయవంతం చేయాలి

**-పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి .రఫీ.**



ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 30: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కర్నూలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందు పిడిఎస్యు 50 వసంతంల పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గత ఐదు దశాబ్దాలుగా శాస్త్రీయ విద్య సాధన లక్ష్యంగా విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నదన్నారు. ఈ పోరాటంలో జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కోల శంకర్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, సాంబయ్య వంటి విద్యార్థి నాయకులు వారి ప్రాణాలను ఈ ఉద్యమంలో వదులుకొని అమరులైనారని అన్నారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని మొత్తం కూడా కార్పొరేట్, ఎం.ఎన్.సి లకు అప్పజెప్పే పనిలో ఉందన్నారు. ఎన్.ఇ.పి-2020 పేరుతో విద్యారంగంలో మొత్తం అశాస్త్రీయ భావజాలన్ని ప్రవేశపెడుతుందన్నారు. విద్యారంగాన్ని కనీస నిధులు కూడా కేటాయించకుండా ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసే దిశగా ప్రయాణిస్తుంది అన్నారు.ఈ క్రమంలో విద్యా కాషాయికరణ, ప్రైవేట్, కార్పోరేటికరణ లను వ్యతిరేకంగా, అందరికీ సమాన, నాణ్యమైన విద్యా కై ఉద్యమిస్తున్న పిడి ఎస్ యు 50 వసంతంల సభలను విద్యార్థులు, పిడి ఎస్ యు పూర్వ విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు జిల్లా నాయకులు సోమశేఖర్, షాహీద్, బాలాజీ, కిరణ్ వంశీ హరి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దొర్నిపాటి రఫీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల సెప్టెంబర్ 30: మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీ వైసీపీ సీనియర్ నేత, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దొర్నిపాటి రఫీ ని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సోమవారం సాయంత్రం పరామర్శించారు. గత కొద్ది రోజుల క్రితం మోటార్ సైకిల్ పై అదుపుతప్పి గాయపడి వైద్య సేవలు పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న దొర్నిపాటి రఫీని గంగుల పరామర్శించారు.ఈ సందర్భంగా దుర్నీపాటి రఫీ చురుకైన వైసీపీ నాయకుడు అని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.కుటుంబ యోగక్షేమాల గురించి దోర్నిపాటి ఇజాజ్ ను మరియు వారి బ్రదర్స్ ను అడిగి తెలుసుకున్నారు. గంగుల వెంట శిరివెళ్ల మండల పరిషత్ ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం, మండల వైసిపి కన్వీనర్ ఇందూరి ప్రతాపరెడ్డి నంద్యాల జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం మాజీ సర్పంచ్ కమ్మ సుబ్బరాయుడు ముజఫర్ హుస్సేన్, మందాల శివారెడ్డి ముల్లా అన్వర్ ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు గంగుల వెంట ఉన్నారు.

# జిల్లా స్థాయి వాలీబాల్ పోటిలకు క్రీస్తు జ్యోతి విద్యార్థులు ఎంపిక



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 30: మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాలకరస్పాండెంట్ సిధిన్ సాముయెల్ , ప్రిన్సిపల్ జీనా బాబు పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ... శ్రీశైలం నియోజకవర్గం లోని ఆత్మకూరులో నిర్వహించిన కాన్సిట్యూషన్సిలెవెల్ అండర్ 14 కాంపిటీషన్లో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు పి.యశ్వంత్ 8 వ తరగతి, బి.సతీష్ కుమార్ 7వ తరగతి విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సిధిన్ సాముయెల్, ప్రినిపాల్ జీనాబాలు వ్యాయమ ఉపాధ్యాయుడు నరేంద్ర బాబు, ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడం సంతోషకరమన్నారు.

# దేవాలయాలను ధార్మిక సంఘాలకు అప్పగించాలి

**-విశ్వ హిందూ పరిషత్**





నంద్యాల టౌన్ సెప్టెంబర్ 30:
తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి వాడి హిందువుల మనోభావాలు దెబ్బతీసిన వారిని కఠినంగా శిక్షించాలని , హిందూ దేవాలయాలను ధార్మిక సంఘాలకు అప్పజెప్పాలని , అన్యమత ఉద్యోగస్తులను దేవాలయ విధుల నుండి తొలగించాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ అన్ని ధార్మిక , వ్యాపార , కుల సంఘాలను కలుపుతూ సోమవారం ఉదయం భారీనిరసన ర్యాలీ చేపట్టినది. ఈ నిరసన ర్యాలీ లో పట్టణంలోని పలు కుల సంఘాల నాయకులు బోయ పులి కొండన్న , గిద్దలూరు మధు సాయి , విజయ చంద్రుడు , గంజి వెంకటేశ్వర్లు మరియు ధార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చంద్ర మౌళీశ్వర రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్త నిరసన ఉద్యమంలో భాగంగా చేపట్టిన ఈ ఉద్యమాన్ని లక్ష్య సాధన దిశగా తీసుకెళ్లే వరకు విశ్రమించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి , బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉర్దూ, తెలుగు బాష లకు ఉచిత డి. ఎస్. సి. శిక్షణ తరగతులు

**-టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 30: జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ తరుపున రాజేశ్వరి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 01/08/2024 నుండి 5/9 /2024 వరకు ఉచిత శిక్షణ పొందిన విద్యార్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రచురితమైన టేట్ - 2024 ఎస్. జి. టి. తెలుగు ఉచిత మెటీరియల్ ను ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల జిల్లా టి. డీ. పి. ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయం లో యువకుల కు ఆదర్శంగా నిలుస్తోన్న నంద్యాల జిల్లా టి. డీ. పి ప్రధాన కార్యదర్శి ఎన్. ఎమ్. డీ. ఫిరొజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ కోసం, విద్యా అభివృద్ధి కొరకు, పాఠశాలల బలోపేతం చేసేందుకు, మైనారిటీ విద్యార్థుల కు గుణాత్మకం గా విద్యా అందించటకు ఎల్లప్పుడు తగు చర్యలు తీసుకుంటుందని తెలుపారు. అలాగే మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా తీర్చడానికి నేను ముందుంటా అని హామీ ఇచ్చారు. మన నంద్యాలలో మంత్రి ఉండడం చాలా సంతోషమని నంద్యాలలో ఏ సమస్య వచ్చినా మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకుని వెళ్లి ఆ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలియజేశారు.
ఈ సందర్భంగా జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ కొ. ఆర్డీనెటర్స్ అంజద్ షరీఫ్, అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్ ఆదేశాల మేరకు సి ఇ డి ఎం తరుపున 01/08/2024 నుండీ 25/09/2024 వరకు 45 రోజుల పాటు రాజేశ్వరి కోచింగ్ సెంటర్ వారి తొడ్పాతు తొ మొదటి సారిగా తెలుగు మాధ్యమం లో టేట్ శిక్షణ తరగతులు విజయవంతం గా నిర్వహించం జరిగిందన్నారు. మరియు మినిస్టర్ చలువ వల్లే రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం తరుపున టేట్. 2024 ఉచిత మెటీరియల్ ఉర్దూ మాధ్యమం తొ పాటు తెలుగు మాధ్యమం లో పంపిన చేయడం, నంద్యాల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ కు నమ్మకం తొ అప్పగించడం, రాజేశ్వరి కోచింగ్ సెంటర్ వారు తొడ్పాతు అందించడం శుభ పరిణామాం అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా హాజరు అయిన అయమ్మ, ఉల్మా అధ్యక్షుడు హాఫీజ్ అంజద్ భాష సిద్దీఖి, మాట్లాడుతూ జొయ ఉర్దూ కొచింగ్, రాజేశ్వరి కోచింగ్ సెంటర్లు సమ్యూక్తం గా తమ బోధన సిబ్బంది చక్కగా ప్రణాళిక ప్రకారం టేట్ - 2024 శిక్షణ తరగతులు నిర్వహించడం హర్షనియం అన్నారు. త్వరలో జరిగే డి. ఎస్. సి శిక్షణా తరగతులు ఉచితంగా నిర్వహించి, ఉచిత మెటీరియల్ పంపిణీ చేయుట కు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్ ని కోరారు.
ఈ సందర్భంగా రాజేశ్వరి కోచింగ్ సెంటర్ డైరెక్టర్స్ గంగాధర్ ?రమేష్ మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించటకు తమను అవకాశం ఇచ్చిన జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ వారిని కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు మైనారిటీ విద్యార్థులకు కాంపెటెటీవ్ పరీక్షల కు ఉచిత శిక్షణ తరగతులు నిర్వాహణ కు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.
త్వరలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా ఉర్దూ, తెలుగు మాధ్యమం ల్లో శిక్షణ తరగతులు నిర్వహించటకు, ఉచిత డి. ఎస్. సి మెటీరియల్ పంపిణీ చేయుట కు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
తదనంతరం జొయ ఉర్దూ కొచింగ్ సెంటర్ తరుపున రాజేశ్వరి కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందిన 32 విద్యార్థుల కు ఉచిత మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం రాజేశ్వరి కోచింగ్ సెంటర్ తరుపున ఎన్. ఎమ్. డీ. ఫెరొజ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి కోచింగ్ బోధన సిబ్బంది, శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళకు పరిహారం చెల్లించాలి

**-ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్**



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 30: పాణ్యం మండలంలో నేషనల్ హైవేలో స్థలం కోల్పోయిన గిరిజన మహిళకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ గిరిజనుల సమస్యలను త్వరతగ్గితిన పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేయాలని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. సోమవారం నంద్యాలలో శాంటినరీ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ జిల్లా కలెక్టర్ రాజకుమారి ని కలిసి గిరిజనుల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించి వినతిపత్రాన్ని సమర్పించారు.
ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ...
పాణ్యం మండలం చెంచు కాలనీ కోళ్ల ఫారం లో గిరిజనులు నివాసం ఉండేవారు. 2011 సంవత్సరంలో నేషనల్ హైవే ఎన్ హెచ్ 18 మంజూరు అయింది. హైవేలో సాలి బాయి అనే గిరిజన మహిళ ఐదు సెంట్ల స్థలం హైవేలో కోల్పోయింది అయితే అప్పటి ప్రభుత్వం పరిహారం ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి పరిహారం ఇవ్వకపోగా ప్రభుత్వాలు మారిన ఆ మహిళకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. 15 ఏళ్లుగా పరిహారం కోసం కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోలేదన్నారు. స్పందనలో ఫిర్యాదు చేసిన ఏమాత్రం సంబంధం లేకుండా రోడ్డు భవన శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి గిరిజన మహిళలకు న్యాయం చేయాలని తమరీని కోరుతున్నామనీ కలెక్టర్ ను రాజు నాయక్ కోరారు.గత మూడు రోజుల క్రితం ఆర్ అండ్ బి శాఖ మంత్రిని బీసీ జనార్దన్ రెడ్డి ని కలిసి గిరిజన మహిళ తనకు జరిగిన అన్యాయాన్ని విన్నవించడంతో వెంటనే మంత్రి జిల్లా కలెక్టర్ కు లెటర్ ప్యాడ్ ద్వారా సిఫార్సు చేశారని తెలియజేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన మహిళకు వెంటనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని అ మహిళకు హామీ ఇచ్చారు. ఒక గిరిజన మహిళ కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఏమాత్రం పట్టించుకోలేదని. స్థలం కోల్పోయిన గిరిజన మహిళకు వెంటనే న్యాయం చేయాలని రాజు నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, టైం స్కేల్, పార్ట్ టైం, డైలీ వేజెస్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 30: వివిధ ప్రభుత్వ శాఖల్లో పథకాల్లో, సంస్థల్లో పని చేసే ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ టైం స్కేల్, డైలీ వేజెస్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ధర్నాకుసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కేఎండి గౌస్ అధ్యక్షతన జరిగిన ధర్నాకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ, నాగరాజు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భాస్కరాచారి ఆర్ ఏ ఆర్ ఎస్ యూనియన్ నాయకులు పుల్లయ్య లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను తొలగించే పద్ధతి పెట్టుకుందని ఈ విధానానికి వెంటనే స్వస్తి చెప్పాలని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ డైలీ వేజెస్ టైం స్కేల్ వర్కర్లు కు కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించి ఆరోగ్య బీమా వర్తింపజేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కాంట్రాక్టర్లు మారిన కార్మికులను కొనసాగించాలని చట్టం ప్రకారం ఇవ్వవలసిన పి ఎఫ్ ఎస్ ఐ బోనస్ సెలవులు ఇవ్వాలని అక్రమ తొలగింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణయ్య, రామకృష్ణ, ఆర్ ఏ ఆర్ ఎస్ యూనియన్ నాయకులు పుల్లయ్య, అయ్యన్న, శివమ్మ, సుజాత లు నాయకత్వం వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ డైలీ వేజెస్ కార్మికులు 100 మంది పాల్గొన్నారు.

# దిమ్మెల మలుపు వద్ద రక్షణ గోడ నిర్మించండి



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 30: నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల అడవి ప్రాంతంలోని దిమ్మెల మలుపుల వద్ద రోడ్డు ప్రమాదంలో రహదారి అంచుల రక్షణ దిమ్మెను ఇటీవల లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో రక్షణ గోడ పడిపోయింది. గాజుల పల్లె నుంచి గిద్దలూరు ప్రతినిత్యం వేల సంఖ్యలో వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు.రాత్రి వేళల్లో అవి కనపడక మృతి ఒడిలోకి వెళ్లే అవకాశాలు మేండుగా ఉన్నాయని వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు. రక్షణ దిమ్మె లేకపోవడంతో, పెను ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, రహదారులు, రోడ్డు భవనాల శాఖ వారు స్పందించి, పడిపోయిన ప్రహరీ గోడ దిమ్మెను వెంటనే మరమ్మతులు చేసి నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 1 అక్టోబర్ 2024

# డంపింగ్ చెత్త దోపిడీకి రంగం సిద్ధం..!




- రెండు బిల్లులు 3.40 కోట్ల బిల్లు కు ఆమోదం చేస్తున్నారా.?
- డంపింగ్ చెత్త తరలించకుండ బిల్లులు డ్రాకు భారీ స్కెచ్.!
- బిల్లు ఒకే చేసే అధికారులకు 30 శాతం కమీషన్ ఒకే అయిందా.?
- అక్టోబర్ 1 లోపు బిల్లులు డ్రాకు అధికారులు ప్రయత్నిస్తున్నారా.?
- ఆ ముగ్గురు అధికారులు టెన్షన్ లో ఉన్నారా.?
- మీడియా కు తెలియకముందే అంతా గోప్యం,గోప్యం.!
- ఈ స్కాంపై ఏసిబి,విజిలెన్స్,జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టండి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 30: నంద్యాల మున్సిపాలిటీలో కొందరు అధికారులు డంపింగ్ యార్డ్ చెత్త దోపిడీకి రంగం సిద్ధం చేసినట్టు సమాచారం.కొందరు అధికారులు బదిలీ కావడంతో రెండు బిల్లులు ఏకంగా 3.40 కోట్ల బిల్లులకు ఆమోదం చేస్తున్నట్టు సమాచారం.డంపింగ్ యార్డుకు చెత్తను తూ,తూ మంత్రంగా నిభందనలు విరుద్ధంగా తరలించి బిల్లులు డ్రా చేసుకునేందుకు స్కెచ్ వేస్తున్నట్టు సమాచారం.బిల్లులు ఒకే చేసిన అధికారులకు ఒకొక్క బిల్లుపై 30 శాతం కమిషన్ ఒకే అయినట్టు సమాచారం.అక్టోబర్ 1 లోపు బిల్లులు ఒకే చేసి డ్రా చేసేందుకు అధికారులు ఉత్సాహంగా ఉన్నట్టు గుస,గుసలు వినిపిస్తున్నాయి.మీడియా కు తెలియకుండా ఉండాలని ఆ ముగ్గురు అధికారులు టెన్షన్,టెన్షన్ లో ఉన్నట్టు తెలుస్తోంది.డంపింగ్ యార్డ్ చెత్త తరలించి కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టర్ నంద్యాలలో 15 రోజులుగా తిష్ట వేసి అనుకూలంగా బిల్లులు తయారు చేయించుకొని ,అధికారులకు సంతృప్తి పరిచి గతంలో పనిచేసిన అధికారులు రిలీవ్ అయితే బిల్లులు రావని హడావిడిగా ఉన్నట్టు తెలుస్తోంది.వివరాల్లోకి వెళితే దేశ వ్యాప్తంగా కార్పొరేషన్,మున్సిపాలిటీ లో చెత్త సమస్య అధికం అయింది.ప్రజల నుంచి ఆరోపణలు అధికం కావడంతో కేంద్ర ప్రభుత్వ నిధులు,రాష్ట్ర నిధులతో డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తను మూడు విభాగాలుగా చేసి తరలించేందుకు టెండర్లు పిలిచారు.ఈ నేపథ్యంలోనే గత రెండేళ్ల క్రితం నంద్యాల డంపింగ్ యార్డు లో ఉన్న చెత్తను డ్రోన్ సహాయంతో ఎన్ని టన్నుల ఉండేది లెక్క కట్టారు.టన్నుల ప్రకారం డంపింగ్ యార్డు లో చెత్తను తొలగించడానికి 5.40 కోట్లు కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.అన్ని ప్రాంతాల్లో కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిభందనలు మేరకు డంపింగ్ యార్డు చెత్తను మూడు విభాగాలుగా చేసి బిల్లులు తీసుకున్నారు.నంద్యాలలో కాంట్రాక్టర్ ప్రభుత్వ నిభందనలు తుంగలో తొక్కి డంపింగ్ యార్డు లో మూడు విభాగాలుగా చేయకుండా కుందూ సమీపంలో,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వదిలి చేతులు దులుపుకున్నారు.డంపింగ్ యార్డ్ వ్యర్థాలు కుందూ లో కలిసి కలుషితం అవుతున్నాయని,పట్టణంలో ఉన్న కొన్ని ప్రవేటు ఆసుపత్రుల నుంచి సేకరించిన సర్జికల్ వేస్ట్ సైతం అందులో ఉండడం వల్ల కుందూ పరీవాహక ప్రజలకు ప్రాణాలకు ముప్పు,పర్యావరణం అనుమతులు లేవు అని పూర్తి ఆధారాలతో సహా( కె.ఎస్.కె. న్యూస్) లో బహిర్గతం చేసిన విషయం తెలిసిందే.దీంతో కర్నూల్ లో ఉన్న పర్యావరణ అధికారులు నంద్యాలలో కొన్ని ప్రాంతాల్లో వేసిన డంపింగ్ యార్డ్ ఫోటోలు,వీడియోలు తీసుకున్నారనే తప్ప చర్యలు నిల్,నివేదికలు నిల్,ఏమి జరిగిందో ఆ దేవుడికి ,పర్యావరణ అధికారులకు,కాంట్రాక్టర్ కు,సంబంధిత అధికారులకు తెలియాలి .నెలలు గడిచినా అంతా గోప్యం,గోప్యం.డంపింగ్ యార్డ్ సమస్య అధికారులకు,కౌన్సిల్ సభ్యులకు,అధికారులకు అందరికీ తెలుసు,డంపింగ్ యార్డు లో 20 శాతం పనులు కూడా జరగలేదు.జరగని పనికి,జరిగినట్టు బిల్లులు ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన ఓ కాంట్రాక్టర్ తో బిల్లులు తయారు చేయించినట్లు



తెలుస్తోంది.ప్రభుత్వం మారడం,అధికారులు బదిలీ కావడం చక ,చకా జరిగిపోవడం,అధికారులు రిలీవ్ అయితే బిల్లులకు ఇబ్బంది,కొత్తగా వచ్చిన వారు అబ్జెక్షన్ చెపుతారని బిల్లులు ఒకే చేసేందుకు యుద్ధప్రాతిపదికన ఒకే చేస్తున్నట్టు తెలుస్తోంది.డంపింగ్ యార్డ్ నుంచి కుందూ వరకు డంపింగ్ చెత్త కొన్ని టన్నులు మాత్రమే వేసి ఒకొక్క బిల్లు కోటి 70 లక్షల ప్రకారం రెండు బిల్లులు 3 కోట్లా 40 లక్షలు బిల్లులు ఒకే చేసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.చేయని పనికి అధికారులు అందరూ కుమ్మక్కై ఏకంగా కోట్ల రూపాయలు ప్రభుత్వానికి గండి కొట్టి భారీగా జోబులు నిపుకునేందుకు సిద్దం అయ్యారు.ప్రజా ప్రతినిధులు,వామ పక్ష నాయకులు,ప్రజలు ఈ బిల్లును అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏసీబీ,విజిలెన్స్,కలెక్టర్ పూర్తి విచారణ చేస్తే అసలు విషయం బయట పడనుంది.హరిజన వాడ ప్రజల అనారోగ్య సమస్యలు పరిష్కరించకుండా అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై కోట్ల రూపాయల దోపిడీకి సిద్ధం అవుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ దోపిడీపై విచారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.నంద్యాల డంపింగ్ యార్డు లో 66 వేల మెట్రిక్ టన్నుల చెత్తా చెదారం ఉన్నట్టు 2022 లో గుర్తించారు. ఏడాదిలో మొత్తం తొలగించడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 5.60 కోట్ల రూపాయలకు ఒక కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నారు.కాంట్రాక్టర్ పనులు ఏడాది లోపు పూర్తి చేయకపోవడంతో రెండు సార్లు రెన్యువల్ అయింది.అయినా కాంట్రాక్టర్ ప్రభుత్వ ఆదేశాలు తుంగలో తొక్కారు.ప్రభుత్వ నిభందనలు మేరకు డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తను మూడు విభాగాలుగా చేయాలని నిభందనలు ఉన్నాయి.ఈ చెత్తను వర్మీ కంపోస్టు,మట్టి పెద్దలు గుంతలు పూడ్చడానికి,అర్.డి.ఎఫ్.అంటే బట్టలు,కవర్లు,గాజు వడకలు,సీసాలు,రాళ్ళు లేకుండా శుద్ధి చేసి వీటిని సిమెంట్ ఫాక్టరీలకు పీఎంపించాలి.ఇవేవీ చేయకుండా డంపింగ్ యార్డు లోని చెత్తా చెదారాన్ని అక్కడ నుంచి నిభందనలు పాటించకుండా కుందూ నది వద్ద,ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద,ఎస్పీవై కళాశాల వద్ద,ఒక పెట్రోల్ భంకు కు,హరిజన వాడ తదితర ప్రాంతాల్లో తరలించారు.నిభందనలు విరుద్ధంగా కాంట్రాక్టర్ చేస్తున్న అధికారులు మౌనంగా ఉన్నారు.ఈ విషయంపై పలు మార్లు కె.ఎస్.కె.న్యూస్ లో ప్రచురించిన విషయం తెలిసిందే.డంపింగ్ యార్డ్ నుంచి నంద్యాలలో పలు ప్రాంతాల్లో తరలించడానికి ఒకొక్క బిల్లు కోటి 80 లక్షలు కాంట్రాక్టర్ కు చెల్లించే విధంగా బిల్లులు రెండేళ్లుగా కష్టపడి తయారు చేశారంటే ఇట్టే అర్థం అవుతుంది.పైసా,పైసా కూడబెట్టి పన్నులు కడుతుంటే కోట్లాది రూపాయలు అప్పనంగా దోపిడీ చేస్తుంటే కౌన్సిల్ సభ్యులు,నేతలు సైలెంట్ గా ఎందుకు అంటున్నారో అర్థం కానీ పరిస్థితి.పూర్తి దర్యాప్తు చేసి ప్రజల సొమ్మును కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మరో వైపు పత్రికల్లో,ఎలక్ట్రానిక్ మీడియా,సోషల్ మీడియా ప్రతినిధులు ఎన్ని వార్తలు రాసినా అధికారులు మా లంచాలకు అలవాటు పడ్డారు అని కాంట్రాక్టర్ చెప్పడం విశేషం.

# సమాజంలో జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమం.

**-సబ్ ఇన్స్పెక్టర్ సీసీ నాగార్జున రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి గడివేముల సెప్టెంబర్ 30: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలో గల గడివేముల ఏపీ మోడల్ స్కూల్ నందు సబ్ ఇన్స్పెక్టర్ సీసీ .నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా పాఠశాల విద్యార్థులతో స్కూల్ ప్రాంగణంలో సమావేశమై డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని సూచించారు. ఈ సృష్టికి మూలం ఒక స్త్రీ కాబట్టి అటువంటి స్త్రీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు.మాదక



ద్రవ్యాలకు దూరంగా ఉండండి.. ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని మరియు మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి. మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదు. మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే మరియు ఎవరైనా మైనర్ లు వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహనంలో ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 100/112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ తోపాటు ఏపీ మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రూట తరపున ఉర్దూ టి.ఎల్.ఎమ్ బ్యానర్లు అవిష్కరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 30: నంద్యాల జిల్లా లోని ఉర్దూ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధి కి తోడ్పాటునందించె ఉర్దూ బ్యానర్లను రాష్ట్ర మైనారిటి మరియు న్యాశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ చేతుల మీద అవిష్కరించడం జరిగింది. ఈ బ్యానర్లను రూటా తరుపున ప్రింట్ చేయించి జిల్లాలోని అన్ని ఉర్దూ పాఠశాలలకు పంపించడం జరుగుతుందని రూట జిల్లా అధ్యక్షులు మోమిన్ సైఫుల్లా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ స్కూల్స్ ఇన్స్పెక్టర్ అస్మద్దీన్ , జిల్లా ప్రధాన కార్యాదర్శి అబ్దుల్ కలాం,జక్రియా అలీ ఖాన్, షేక్ మున్నా కలీముల్లా యం.డి.యునుస్ డి.నూరుల్లా,పాల్గొన్నారు.

# దసరా మహోత్సవాలకు మంత్రి ఫరూక్ ను ఆహ్వానించిన శ్రీశైల దేవస్థానం సిబ్బంది.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 30: 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరుగు దసరా మహోత్సవములకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని శ్రీశైల దేవస్థానం సూపర్నెంట్ ఉమేష్ వేద పండితులు మధు శంకర్ , పవన్ శర్మ , శ్రీనివాస్ , సుబ్బారెడ్డి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దసరా మహోత్సవాలకు శ్రీశైలం దేవస్థానం వారు ఆహ్వానించడం చాలా సంతోషకరమైన విషయం అని హిందువులకు అతి పెద్ద పండుగలలో ఒకటి దసరా పండుగని అందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటారని అందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి.

**-విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

**-జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 30:నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 86 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా నడవలేని ఒక వ్యక్తి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "వద్దకు ఫిర్యాదు చేయడానికి రాగా జిల్లా ఎస్పీ కాన్ఫరెన్స్ హాల్ నుండి బయటకు వచ్చి ఫిర్యాది యొక్క సమస్యను అడిగి తెలుసుకుని చట్ట పరిధిలో సత్వరమే న్యాయం చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ విజయ భాస్కర్, ఎలీషా వలి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ప్రియతమ్ రెడ్డి, డిస్టిక్ క్రైమ్ రికార్డు బ్యూరో ఇన్స్పెక్టర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీపై జాగ్రత్తలు తీసుకోండి

## -ఉపాధ్యాయ అర్హత పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 30: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పింఛన్ల పంపిణీపై అత్యంత జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు పింఛన్ దారులందరికీ మంగళవారం సాయంత్రం లోగా వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ, ఉపాధ్యాయ అర్హత పరీక్ష, స్వర్ణాంధ్ర ఏ2047, ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 2.18 లక్షల మందికి 92 కోట్ల రూపాయల పంపిణీ చేయాల్సి ఉందని ఇందుకు సంబంధించి నగదును డ్రా చేసుకొని మంగళవారం ఉదయం 6 గంటల నుండే లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సాధ్యమైనంతవరకు అదేరోజు సాయంత్రంలోగా 100% పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగదు బట్వాడా, పంపిణీ విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఎలాంటి నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించకూడదన్నారు. పెన్షన్ పంపిణీ సంబంధించి లబ్ధిదారులు మరణించినా, వలసలు వెళ్లినా సంబంధిత లబ్ధిదారుల మొత్తాలను గత మూడు నెలల నుంచి తిరిగి జమ చేయలేదని ఇందుకు సంబంధించిన ఫైల్ ను తనకు పంపవలసిందిగా డిఆర్డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో 8,800 మంది ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు హాజరవుతున్న నేపథ్యంలో ఈనెల 3 నుండి 21 వరకు జరిగే ఆన్లైన్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొని విజయవంతం చేయాలని ఆర్డిఓ, డిఈఓలను కలెక్టర్ ఆదేశించారు. ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజ్, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్, ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలలో నిర్వహించే టెట్ ఆన్లైన్ పరీక్షలలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య, మంచినీరు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు చాల రొజుల నుండి ఉపాధ్యాయ అర్హత పరీక్షకు హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, పోలీస్ బందోబస్తు, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

స్వర్ణాంధ్రఏ2047 ప్రణాళికకు రూపకల్పనకు క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ప్రజల అభిప్రాయాల సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టి అందరిచేత చేయించాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలకు ర్యాంకింగ్ ఇస్తున్నందున ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాను చెత్త రహిత జిల్లాగా మార్చేందుకు పంచాయతీ, మున్సిపల్ సంబంధిత శాఖలు పారిశుద్ధ సిబ్బందితో చిత్తశుద్ధితో పనులు చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాను పర్యటించే ప్రదేశాలలో రోడ్లకు ఇరువైపులా చెత్త కనపడరాదన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రం చేస్తున్న కార్యక్రమాలు ఫోటోలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కార్యచరణ ఉండాలని ఆమె అధికారులను సూచించారు. పెండింగ్ లో ఉన్న ఓటర్ల జాబితా సవరణను వెంటనే పూర్తి చేయాలని ఈఆర్వో, ఏఈఆర్వోలను కలెక్టర్ ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ జిల్లాలో 29 వేల ఎకరాలకు సంబంధించి ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలన ప్రారంభించామని.... ఎక్కడైతే రిజిస్ట్రేషన్ జరిగిందో సంబంధిత భూములను రీ వెరిఫై చేసి సంబంధిత నివేదికలను సమర్పించాలని జాయింట్ కలెక్టర్ మండల తాసిల్దారులను ఆదేశించారు. మండలంలో భూములను క్రయ విక్రయాలు జరిపినా, మైగ్రేట్ చేసినా సంబంధిత భూములన్నింటినీ పరిశీలించాలన్నారు. భూములకు సంబంధించిన ప్రతి లావాదేవీలు క్లియర్ గా ఉండాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**-ప్రతి సమస్యను క్షుణ్ణంగా చదివి అర్థవంతమైన ఎండార్స్మెంట్ ఇవ్వండి.**
**-పిజిఆర్ఎస్ కు 307 వినతులు.**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 30: ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రజా వినతులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి అర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి అధికారి శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారంపై పూర్తిస్థాయి దృష్టి సారించాలన్నారు. తాను ఇటీవల పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల పరిష్కారం పై ఆడిట్ నిర్వహించానని కొన్నింటిని పరిశీలిస్తే 10 శాఖలు పొంతనలేని సమాధానంతో ఎండార్స్మెంట్ ఇచ్చారని చదివి వినిపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎండార్స్ ఇచ్చిన విషయం ఫిర్యాదుదారునికి ఎందుకు సమాచారం ఇవ్వడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ఫిర్యాదుదారుడి సమస్యకు సంబంధించి సరియైన ఎండార్స్మెంట్ ఇవ్వడంలో ఎందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆమె ప్రశ్నించారు. సరియైన ఎండార్స్మెంట్ ఇవ్వని ప్రతి దరఖాస్తును రీఓపెన్ చేయిస్తామన్నారు. ఫిర్యాదుదారుని అర్జీ మీ శాఖది కాకపోతే సంబంధిత శాఖకు తక్షణమే ఫార్వర్డ్ చేయాలని ఆమె ఆదేశించారు. అర్జీలను ఎటువంటి పరిస్థితిలలో తిరస్కరించకుండా తెలుగులో అర్జీదారునికి అర్థమయ్యే రీతిలో నాలుగైదు వాక్యాలు స్పష్టంగా వ్రాసి పంపాలన్నారు.

1) నంద్యాల మండలం అయ్యలూరు గ్రామానికి చెందిన మునిసిపాలిటీ పారిశుధ్య సిబ్బందిని తొలగించి వారి స్థానంలో కొత్త వారిని తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ తెలుపుతున్నారని... ఉద్యోగం మీదనే ఆధారపడి జీవించే తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

2) మిడ్తూరు మండలం సుంకేసుల గ్రామ కాపురస్తురాలు గోపాలం సంజమ్మ తన పొలం ఆర్ఓఆర్ కేసు లో తనకే చెందినప్పటికీ ఇంకా తన పేరు మీద పట్టాదారు పాసుపుస్తకాలు రాలేదని... ఆన్లైన్లో తన పేరు నమోదు చేయడంతో పాటు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

3)బండి ఆత్మకూరు మండల వాస్తవ్యుడు షేక్ సమీర్ తనకు 3 సెంట్ల స్థలం ఉన్నదనీ... పక్కనవున్న స్థలంలో కొలతలు వేయకుండా ఇంటి నిర్మాణం చేపట్టడం వల్ల తనకు 1/4 సెంటు తక్కువగా వచ్చిందని తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 307 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# స్వర్ణాంధ్ర ఏ2047 క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 30: స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ పై పాఠశాల విద్యార్థుల ఉపన్యాస భావాలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా స్వర్ణాంధ్ర ఏ2047 క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్, జెసిలు జ్ఞాపికలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్రఏ2047 దార్శనిక పత్ర రూపకల్పనపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించామన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాలలో వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్ పై వ్యక్తపరచిన ఉపన్యాస భావాలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని కలెక్టర్ తెలిపారు. ప్రణాళికలో వివిధ వివిధ అభివృద్ధి అంశాలను జోడిస్తూ ప్రసంగించిన తీరు అందరిని ఆకట్టుకుందన్నారు. పోటీలలో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేసారు.

# మొక్క జొన్న రైతులకు గిట్టు బాటు ధర కల్పించాలి

**-మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు 3300 కు చేయాలి.**
**-కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వాన్ని డిమాండ్.**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 30: మొక్క జొన్న రైతులకు 3300 గిట్టుబాటు ధర కల్పించాలని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలనీ కోరుతూ సిపిఐ-రైతు సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ప్రజా సమస్యల పరిస్కార వేదికలో కలెక్టర్ రాజకుమారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న,ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాల కృష్ణ, గోస్పాడు మండల సిపిఐ కార్యదర్శి హరినాద్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహులు, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, సిపిఐ నాయకులు పాములేటి, జిలాని బాషా, జిల్లా కార్యదర్శి ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 68వ రాష్ట్రస్థాయి అండర్ 14కు ఎంపికైన శ్రీ సంకల్ప్ విద్యార్థులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 30: నంద్యాల పట్టణంలోని బాలాజి కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ పాఠశాల విద్యార్థులు ఉమ్మడి కర్నూలు జట్టుకు అండర్ 14 విభాగానికి సంబంధించి షేక్ మహమ్మద్ ఖాజా ఫరీద్ 9వ తరగతి విద్యార్థి 68వ రాష్ట్రస్థాయి అండర్ 14 ఫుట్ బాల్ కర్నూలు జట్టుకు ఎంపికయ్యాడు. మరొక విద్యార్థిని %దీ%.జీవన శ్రీ ఫెన్సింగ్ విభాగంలో అండర్ 14 68వ రాష్ట్రస్థాయి పోటీలకు నంద్యాల జిల్లాలో జరగబోయే టోర్నమెంట్ ఎంపిక కావడం జరిగింది. ఈ విద్యార్థులు సాధించిన ప్రతిభను గుర్తించి పాఠశాల ఛైర్మన్ శ్రీ సుధాకర్, ప్రిన్సిపల్,ఫిజికల్ డైరెక్టర్ వారిని అభినందించారు. మరింత కృషితో పట్టుదలతో ఇంకా జాతీయ స్థాయి గుర్తింపు పొందాలని ప్రశంసించారు.


# పాణ్యం లో డిగ్రీ కళాశాలకు స్థలాన్ని ఏర్పాటు చేసి నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 30:పాణ్యం లో గత కొన్ని సంవత్సరాలుగా డిగ్రీ కళాశాలకు సొంత స్థలం, భవనాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎన్ ఎస్ యు ఐ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నంద్యాల కలెక్టర్ కు ప్రజా దర్బారులో వినతి పత్రం అందజేయడం జరిగింది..అనంతరం వారు మాట్లాడుతూ పాణ్యం లో డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు సొంత భవనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతానికి పాణ్యం లోని ప్రభుత్వ పాఠశాలలోని రెండు పాతబడిన గదులలో డిగ్రీ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారని అయితే తరగతి గదులు నిర్వహిస్తున్న సమయాలలో పై కప్పులు ఊడి విద్యార్థులపై పడుతున్నాయని విద్యార్థులు ఎన్నోసార్లు ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువెళ్లిన వారి గురించి ఎవరు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పాణ్యం డిగ్రీ విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకొని వారికి తగిన న్యాయం చేయాలని, ముందుగా వారి తరుగుతూ గదులను వేరే చోటికి మార్చాలని కంప్యూటర్ క్లాస్ కి సంబంధించి ప్రత్యేక రూమ్ను కేటాయించాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థులను వారి తల్లిదండ్రులను సమీకరించి పాణ్యం లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రతాప్, రాజు, శ్రీరామ్, విగ్నేష్ మరియు డిగ్రీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ స్సంకల్ప్ లో ఘనంగా జరిగిన పసుపు వర్ణపు దినోత్సవము





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 30: నంద్యాల పట్టణంలోని బాలాజి కాంప్లెక్స్ నందుగల శ్రీ సంకల్ప్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు యెల్లో డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సంకల్ప్ పాఠశాల అధినేత శ్రీ సుధాకర్ ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు, ప్రీ ప్రైమరీ విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ సుధాకర్ మాట్లాడుతూ పసుపు రంగు శాంతికి, శ్రేయస్సుకి, సంతోషానికి సూచకం అని , పసుపును శుభ సూచకంగా భావిస్తామని తెలిపారు , పసుపు వర్ణంలో ఉన్న వివిధ రకాల పండ్లు, దుస్తులు, వస్తువులతో ప్రాంగణం అంతా పసుపు రంగు శోభితం తో కనువిందు చేసింధి , చిన్నారులకు రంగుల యొక్క ప్రాధాన్యతను, గుర్తింపును, దాని విశిష్టతను తెలియచేసారు. ఆ రంగుల్లో ఉన్న ఫలహారాలను విద్యార్థులు ఆరగించారు. ఈ కార్యక్రమం ఎంతో ఆనందంగా ముగిసినధి. ఈ కార్యక్రమ్యాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ యాజమాన్యం వారు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.